చిత్తూరు ఎక్స్‌ప్రెస్
జాతీయ తెలుగు దినపత్రిక
APTEL/2024/86143





## ఇరగాలమ్మ ఆలయంలో శివరాత్రి వేడుకలు

**ఎస్ఆర్ పురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి15:**
శ్రీఇరగలమ్మతల్లి ఆలయంలో శివరాత్రి ఉత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించామని ఆలయ చైర్మన్ శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. ఆదివారం మహాశివరాత్రి సందర్భంగా ఎస్ఆర్ పురం మండలం మూలూరుగ్రామంలో ఉన్న శ్రీఇరుగాలమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పుష్పాలతో ఆలయాన్ని అలంకరించి ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించామని అలాగే భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించమని ఆలయ చైర్మన్ శ్రీనివాసులు రెడ్డి తెలియజేశారు.

## ఆత్మలింగేశ్వర స్వామి ఆలయంలో
## ఘనంగా శివరాత్రి మహోత్సవ వేడుకలు



**ఎస్ఆర్ పురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి15:**
ఆత్మలింగేశ్వరస్వామి ఆలయంలో శివరాత్రి మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం శివరాత్రి సందర్భంగా ఎస్ఆర్పురం మండలం పుల్లూరు క్రాస్‌లోని ఆత్మ లింగేశ్వరస్వామి ఆలయంలో ఆలయాన్ని విద్యుత్ కాంతులతో వివిధ రకాల పుష్పాలతో ఆలయాన్ని అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం మూడు గంటల వరకు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదాన ఉభయదారులు ఎస్ఆర్పురం గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు మోహన్ నాయుడు వ్యవహరించారు. అలాగే కోలాటం సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. రాత్రి కీచక వాద నాటకం అందరినీ ఆకట్టుకుంది, అని ఆలయ నిర్వాహకులు మోహన్ నాయుడు తెలిపారు.

## చింతపంట గ్రామం రామాపురంలో
## శివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహణ



**పెనుమూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి15:**
పెనుమూరు మండలం చింతపంట గ్రామం రామాపురంలో ఉన్న శివాలయంలో మహాశివరాత్రి ఉత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం లాగానే ఈ ఏడాది కూడా గ్రామస్థులు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేశారు. ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు, రుద్రాభిషేకం, భజనలు నిర్వహించగా ఆలయం ప్రాంగణం భక్తులతో కళకళలాడింది. భక్తులు రాత్రి జాగారం చేస్తూ శివనామస్మరణలో పాల్గొన్నారు. శివరాత్రి సందర్భంగా ఆలయాన్ని విద్యుద్దీపాలతో అందంగా అలంకరించారు. ఈ ఉత్సవాలు విశ్వనాథరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించబడినట్లు తెలిపారు. రేపు కూడా ఊరేగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. గ్రామమంతా పాల్గొని ఈ ఊరేగింపును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ద

## ఎమ్మెల్యేను కలసిన మున్సిపల్ ఏఈ



**పలమనేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి15:**
పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డిని పలమనేరు మున్సిపల్ ఏఈ స్థానిక టీడీపీ కార్యాలయంలో ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఏపీ టిడ్కోలో పనిచేస్తున్న శిరీష బదలిపై పలమనేరు ఏఈగా రావడం జరిగింది. దీంతో విధుల్లో చేరిన అనంతరం మొదటి సారి స్థానిక ఎమ్మెల్యేను ఆమె కలసి పుష్పగుచ్చం అందజేసి పరిచయం చేసుకున్నారు. మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆమెకు సూచించారు.

## బండెమ్మ గుడి వద్ద కళ్యాణ ఉత్సవం

**వెదురుకుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి15:**



చిత్తూరుజిల్లా వెదురుకుప్పం మండలం, తిరుమలయ్యపల్లి: మహాశివరాత్రి సందర్భంగా బండెమ్మ గుడి దగ్గర కళ్యాణ ఉత్సవం ఘనంగా జరిగింది. మండలం బండి సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తి భావంతో కూడిన ఈ ఉత్సవంలో స్థానికులు దేవతకు సేవలు అర్పించారు. గ్రామ ప్రజలు ఐక్యంగా పాల్గొని ఆనందకరంగా జరిపారు. ఈ కార్యక్రమం గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత పెంచింది.

## మహా శివరాత్రి సందర్భంగా
# స్వర్ణగిరి మల్లప్ప కొండపై ప్రత్యేక పూజలు







**గుడుపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి15:**
కుప్పం నియోజకవర్గం గుడుపల్లి మండలంలోని స్వర్ణగిరి మల్లప్ప కొండపై వెలసిన శ్రీ ఉమా మల్లేశ్వర స్వామి దేవాలయంలో మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో భక్తుల సమక్షంలో మహాశివలింగానికి ఎమ్మెల్సీ స్వయంగా అభిషేకం నిర్వహించి ప్రత్యేక అర్చనలు చేశారు. అనంతరం కుప్పం నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని పరమశివుడిని ప్రార్థించారు. మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది. రాత్రి వేళల్లో భక్తులకు ఆధ్యాత్మిక వాతావరణాన్ని కల్పిస్తూ సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. భజనలు, హరినామ సంకీర్తన లు, శైవ భక్తి గీతాలతో ఆలయ పరిసరాలు శివనామస్మరణతో మార్మోగాయి. పూజా కార్యక్రమాల నిర్వహణకు ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, గ్రామస్తులు సహకరించగా, భక్తులకు అవసరమైన ఏర్పాట్లు సమకూర్చినట్లు నిర్వాహకులు తెలిపారు.

## శ్రీకాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయంలో
# ఘనంగా శివరాత్రి ఉత్సవాలు







**వీకోట, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 15:**
చిత్తూరుజిల్లా పలమనేరు నియోజక వర్గం, వీకోట మండలం లోని మహా శివరాత్రి మహోత్సవంలో శ్రీ కాశీవిశ్వేశ్వరస్వామి దేవాలయం భక్తి సమృద్ధి ఆవిర్భవిం చింది. గ్రామ ప్రజల భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు, అభిషేకాలు ఘనంగా జరిగాయి. ఉదయాన సూర్యోదయంతోనే అర్చకస్వా ములు స్వామి వారికి రుద్రాభిషేకం, మహా మంగళహారతులు నిర్వహించారు. ప్రత్యేక ఆభరణాలు, పుష్పాలతో అలంకరించి శ్రీ కాశీ విశ్వేశ్వరస్వామి భక్తాదులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకోవడానికి భక్తాదులు, గ్రామస్తులు క్యూలుకట్టారు. ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు పాల్గొని ఉత్సవాలను మరింత ఉల్లాసంగా నిర్వహించారు. మహా శివరాత్రి పండుగ సందర్భంగా ఈ దేవాలయం ఆధ్యాత్మిక కేంద్రంగా మారిందని భక్తులు అన్నారు. రాత్రి ప్రదృశ్వరాత్రి పూజలు కూడా జరిగాయి.

## అవయవదానం అనేది గొప్ప మహత్కరకార్యం
### జీవన్ దాన్ పోస్టర్లను ఆవిష్కరించిన ఎమ్మెల్యే



**పలమనేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి15:**
అవయవ దానం అనేది గొప్ప మహత్కర కార్యమని పలమనేర్ శాసనసభ్యుల అమరనాథ్ రెడ్డి పేర్కొన్నారు. స్వచ్ఛంద అవయవధానం ప్రోత్సహిద్దాం... ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ ను నిర్మించుకుందాం అనే నినాదంతో ఏపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జీవన్ దాన్ పోస్టర్లను పట్టణంలోని తన కార్యాలయంలో కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...అవయవ దానం ఆవశ్య కతపై అందరికీ అవగాహన అవసరమన్నారు. గత ఏడాది డిసెంబర్ చివరి నాటికి జాతీయస్థాయిలో 82వేల మందికి పైగా అవయవ దానం కోసం తమ పేర్ల ను నమోదు చేసుకున్నారని, రాష్ట్రస్థా యిలో 4796 మంది అవయవ దానం కోసం వేచి ఉన్నారన్నారు. శరీరంలో ఏదైనా అవయవం పాడైపోయి మరణం సంభవించే ప్రమాదం ఉన్న వ్యక్తులకు అవయవ మార్పిడి ద్వారా అత్యాధునిక వైద్య విజ్ఞానం ప్రాణం పోస్తుందన్నారు. మన ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ద్వారా ఎందరికో ప్రాణదానం చేయడం జరిగిందన్నారు.ఈ మహత్కార్యంలో ప్రతి ఒక్కరూ భాగస్వా ములు అయితే ఎందరినో అకాల మరణం నుంచి రక్షించవచ్చని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీఎంపీ అసో సియేషన్ సెంట్రల్ జాయింట్ సెక్రెటరీ జనార్ధన్, కన్వీనర్ మనోహర్, కో కన్వీనర్ వాసుదేవన్, సభ్యులు చరణ్, హేమ గిరి, కైరునిస్సా, బిస్వాస్, కిషోర్ తదితరులున్నారు.

## షూటింగ్ బాల్ ఛాంపియన్ షిప్‌లో
## చిత్తూరు బాలికల విజయం



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి15:**
సత్తెనపల్లి మండలం గుడిపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో ఆదివారం నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ అంతర్ జిల్లాల సబ్ జూనియర్ షూటింగ్ బాల్ ఛాంపియన్ షిప్ పోటీలు ఉత్కంఠభరితంగా జరిగాయి. రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి పాల్గొన్న క్రీడాకారులు తమ ప్రతిభను చాటుతూ పోటీలను హోరాహోరీగా మార్చారు. ఈ పోటీలలో చిత్తూరు జిల్లా బాలికల జట్టు అత్యద్భుతమైన ఆటతీరు ప్రదర్శించి ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఫైనల్ మ్యాచ్‌లో అనంతపురం జిల్లా బాలికల జట్టుపై ఆధిపత్యం చెలాయిస్తూ చిత్తూరు జిల్లా జట్టు ఘన విజయం సాధించి ఛాంపియన్‌గా నిలిచింది. పోటీల్లో నెల్లూరు జిల్లా బాలికలు మూడవ స్థానాన్ని, ప్రకాశం జిల్లా బాలికలు నాల్గవ స్థానాన్ని దక్కించుకున్నాయి. పోటీల అనంతరం చిత్తూరు జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ చైర్మన్ మహేష్, అధ్యక్షుడు పవన్ కళ్యాణ్, కార్యదర్శి వేణుగోపాల్ విజేత క్రీడాకారిణులను అభినందించారు. జట్టు విజయానికి కృషి చేసిన కోచ్‌లు, మేనేజర్లు వేణు, సిద్ధప్ప, స్వాతి, టి. లీబాలను ప్రత్యేకంగా ప్రశంసించారు. క్రీడాకారిణుల క్రమశిక్షణ, సమన్వయం మరియు పట్టుదల వల్లే ఈ విజయం సాధ్యమైందని పేర్కొన్నారు.

## మహా శివరాత్రి సందర్భంగా
## త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి15:**
మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని"త్రైతసిద్ధాంతం ప్రబోధసేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక కుప్పం కమిటీ" సభ్యుల ఆధ్వర్యంలో చిత్తూరు జిల్లా రామకుప్పంమండలంలోని చింతకుప్పం, మనేంద్రం,అతికుప్పం గ్రామాల్లో ఆధ్యాత్మిక ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా త్రైత సిద్ధాంత భగవద్గీతతో పాటు అనుబంధ ఆధ్యాత్మిక గ్రంథాలను ప్రజలకు పరిచయం చేస్తూ శివరాత్రి పండుగ విశిష్టతను వివరించారు. కార్యక్రమంలో భాగంగా శివరాత్రి ఆధ్యాత్మిక సందేశాన్ని గ్రామస్థులకు వివరించారు. శివలింగంపై ఉండే మూడు విభూతి రేఖలు జీవాత్మ, ఆత్మ, పరమాత్మలకు ప్రతీకలని, ఆత్మను ఆరాధించడం ద్వారా జీవుడు మోక్షాన్ని పొందగలడని తెలిపారు. అందుకే మధ్యలో ఉండే విభూతి రేఖకు ఎర్రని బొట్టు పెట్టే ఆచారం ఉందని పేర్కొన్నారు. మూడు ఆత్మల తత్వాన్ని తెలుసుకోవడం ఆధ్యాత్మిక జీవనంలో అత్యంత ముఖ్యమని వివరించారు. శివరాత్రి జాగరణ అంటే కేవలం నిద్రలేకుండా ఉండటం కాకుండా మాయపై జాగృతి కలిగి జ్ఞానాన్ని సంపాదించి ఇతరులకు దైవజ్ఞానాన్ని పంచడం అని తెలిపారు. త్రిగుణములు లేని స్థితినే "రాత్రి"గా భావిస్తారని, "శి" బీజాక్షరం అగ్నికి, "వ" బీజాక్షరం నీటికి సంకేతమని వివరిస్తూ జ్ఞానాగ్ని కర్మలను దహనం చేసి జీవుడిని జనన మరణ చక్రం నుండి విముక్తి పొందేలా చేస్తుందని చెప్పారు. అందుకే శివరాత్రిని "మోక్షరాత్రి"గా పేర్కొంటారని వివరించారు. పండుగల అసలు ఉద్దేశం జీవితంలో గడిచే కాలాన్ని గుర్తుచేసి, విలువైన సమయాన్ని దైవచింతనలో గడపాలని ప్రజలకు అవగాహన కల్పించడమేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక కుప్పం కమిటీ అధ్యక్షులు కృష్ణ, సభ్యులు దేవరాజు, వెంకటేష్, శరవణ, చందు, కళ్యాణి, వెంకట లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల ఐక్యమత్యంతో హక్కులు సాధించాలి
## అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం.

**ఎస్ఆర్ పురం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 15:**



అణగారిన వర్గాల ఐక్యమత్యంతో హక్కులు సాధించవచ్చు అని మూఢనమ్మకాల నిర్మూలన సంస్థ దళిత ఉద్యమ నేత బైరి నరేష్ అన్నారు ఆదివారం ఆంధ్రప్రదేశ్ దళిత మహాసభ సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని 49 కొత్తపల్లి మిట్ట దీపిక కళ్యాణ మండపంలో మునికృష్ణ అధ్య క్షతన జరిగింది. ఈ సందర్భంగా 49 కొత్తపల్లి మెట్ట లోనే అంబేద్కర్ విగ్రహానికి భారీ పూల మాల వేసి ఎక్కడి నుంచి ర్యాలీగా సభకు చేరుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు మారిన దళితుల తలరాతలు మాత్రం మారలేదన్నారు. చదువుతూనే ఆర్థిక సమాన త్వం సాధించగలమని దీనిని ప్రతి ఒక్కరు గుర్తుంచుకొని ఉన్నత స్థానానికి ఎదగాలన్నారు. ప్రతి ఒక దళితుడు అంబేద్కర్, పూలే,కాన్సిరాం పెరియార్ వంటి మేధావుల పుస్తకాలను చదివి దళిత హక్కులకై పోరాడాలన్నారు. ఈ కార్యక్రమం తెలంగాణ రాష్ట్రం అదిలాబాద్ డిప్యూటీ కలెక్టర్ ప్రకాష్ రావు, హైకోర్టు అడ్వకేట్ నవయాన్ తమిళనాడు పెరియర్ సంఘ అధ్యక్షులు చంద్ర శేఖర్ కేర్ సంస్థ అధ్యక్షుడు పాల్ డెవిట్ రామాంజనేయులు ప్రభాకర్ ముత్యాలు ఏకాంబరం ముత్తు గన్ పరదేశి ఎస్ ఆర్ పురం మండల దళిత నాయకుల రాజేంద్ర, ముని కృష్ణయ్య, లోకయ్య, మనీ, కే యం రవి, సొసైటీ మురుగన్, దాము,బాబు, ముత్యాలు, టీఎస్ కుప్పయ్య, ఉమాపతి, ఏకాంబరం, మహేష్ శ్రీధర్ రాము ప్రభాకర్ , నాయకులు తదితరులు పాల్గొన్నారు.

